

'ప్రజల రుణం తీర్చుకునేందుకు
ఎంత కృషి చేయడానికైనా నేను సిద్ధం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+10+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 232

ఆదివారం 12-11-2023



మిచెల్ మార్ష్ వీరవిహారం

వరల్డ్‌కప్ లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం - స్పోర్ట్స్‌లో



ఘన విజయంతో ఇంగ్లండ్ ఇంటికి

ఓటమితో వరల్డ్‌కప్ నుంచి పాకిస్తాన్ నిష్క్రమణ - స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT ONGOLE | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి పెళ్ళిచూపులు

II

ఆదివారం 12-11-2023

వధువు కావలెను



కాపు/41/5'11" / (Unmarried, Govt. ఆఫీసర్, 75,000/- PM, దృష్టిలోపం) గల వరునికి, కేవలం వివాహం ఆలస్యమైన 30yrs పై బడిన Unmarried హిందూ వధువు కావలెను. Ph:9177904099 (No Brokers). [H-793612]

రెడ్డి/32y/5'9"/M.Tech/MS/10 లక్షలు నెలకు/60Cr ప్రాపర్టీ Only Sonకి వధువు కావలెను. డైరెక్ట్. No Brokers. 8019468462, 8897213126 [H-793430]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7'' ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

రెడ్డి: OC/30/5'8"/B.Tech/4 Lakhs. pm/ కోట్ల ఆస్తి/ వరుడికి మంచి వధువు కావలెను. వెరివెరి అర్జెంటు. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [H-14034]

SC మాల & క్రిస్టియన్: M.Tech/C.Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/ 80,000- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [H-14034]

SC మాదిగ & క్రిస్టియన్: B.Tech(సివిల్)/ Govt A.E.E/ R&B Dept/ 85000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093, 9703978131 [H-14034]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt మేనేజర్ / SBI/ 70,000/- pm/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14034]

రెడ్డి హైప్రొఫైల్: 30 బిజినెస్ ఫ్యామిలీ *PG, 28, జాబ్ * రెడ్డి, USA, 32 డివోర్స్ *డాక్టర్, రెడ్డి, 36, డివోర్స్ *వ్యాపారవేత్త 51, విడో *రెడ్డి దేశ/విదేశీ ఫస్ట్, సెకండ్ ఆలస్యం Matches కోసం Contact: 6304826162 [H-14034]

36 సం.ల/బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడుకి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. డౌరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 6301055248, 8331825043 [HA-30284]

రెడ్డి:33/ 5.6/ Govt.Job /35,000/P.M. వరుడికి రెడ్డి/B.Tech/జాబ్ చేస్తున్నా ok అందమైన వధువు కావలెను. డైరెక్ట్‌గా సం.ప్ర॥99637 93636. [L-798904]


Reddy/40/5.6/B.Tech Software employee good salary any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct contac t: 73375 86682 [L-798903]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

★★

కమ్మ, 36 / MCA / 1.5 pm / వ్యాపారం చేయువారికి తగిన వధువు కావలెను. 1 & 2వ, Widow Does not Matter Irrespective of caste, ddirek. ఫోన్ : 93470 43490 [V-778148]

వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు/బిజినెస్, జాబ్, 2L/PM 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం OK ఖచ్చితంగా కుదుర్చబడును. Ph:9704477206 [H-793384]

రెడ్డి/45yrs/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/ovt. ఎంప్లాయ్, 1 లక్ష K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, స & సొంత 3 ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-793612]

కాపు/35 yrs/కుల పట్టింపులేదు/2nd మ్యారేజ్, Govt. ఎంప్లాయ్, 70K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9492081545 [H-793612]

డైవర్స్ 2వ పెళ్లి/36 yrs, Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 8332006483 [H-793612]

39 yrs/ డైవర్స్/ 2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7386550413 [H-793612]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి New York, BE, MS, 27, 6' 1", 100 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 6', Data Analyst, 80 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 29, 6', Engineer, 110 K, H1, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 6' 1", Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 26, 5' 3", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 130 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MBA, 26, 5' 6", 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
D.V. Koti Reddy
98480 11818, 93933 11818

రెడ్డి New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", SWE, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Analytics, 50 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanjose, BE, MS, 28, 5' 3", Project Engineer, 150 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 28, 5' 8", Dental Doctor, 20 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

రెడ్డి/విడో/57/5'5"/V.Fair/Govt (HM)/25 ఎకరాల కొబ్బరి తోటలు/సొంత ఇల్లు రెంట్స్/2 L/PM గల ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-793384]

చౌదరి/విడో/59y/తెల్లనివాయ/తక్కువ చదువు/చిన్న ఉద్యోగం/2 ఇల్లులు గల వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8977079749 [H-793384]

కాపు/కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/39y/విడో/సొంత ఇల్లులు/ రెంట్స్/పిల్లలు లేరు/సొంత ప్రాపర్టీ ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). Ph:7799083500, 7396660643 [H-793384]

FC/విడో/60y/5'4"Fair/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/5 ఎకరాల పొలం/మంచి ఆర్థిక స్తోమత గల వెల్ సెటిల్డ్ వధువుకు మంచి స్నేహస్వభావం గల వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 7095845789 [H-793384]

కమ్మ/38y/5'5"/Bank Employ/Fair/80 వేలు నెలకు/20Cr ప్రాపర్టీ కల్గిన అందమైన వధువుకి Job/Business చేయు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7396608019, 8019484384 [H-793430]

రెడ్డి/58y/5'3"/సొంత కోళ్లఫారం/2 లక్షలు నెలకు/20 ఎకరాల తోట కల్గిన విడో వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8019484384, 7396608019 [H-793430]

రెడ్డి/26 / 5'5" /M.Tech / 3 Lakhas PM/ 10Cr వధువుకి వరుడు కావలెను. డైరెక్ట్. No Brokers. Ph: 8897213126, 8019468462 [H-793430]

రెడ్డి/27y / 5'4 / B.Tech/MBA/SWE/ 18L P/A/Own Plots కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983. [H-793526]

కుల పట్టింపు లేదు/విడో/59y/Guntur/టీచర్/ Own House Rents/Well Settled/పిల్లలు పుట్టే అవకాశం ఏకైక వధువుకు Fo Be వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 7997175138. [H-793526]

2వ పెళ్ళి/రెడ్డి/కులప్రసక్తి లేదు/40y/PG/Govt ఆఫీసర్/ 3L PM సొంత ఇల్లు+కారు పిల్లలు లేని కోట్ల ఆస్తి గల V. ఫెయిర్ వెల్‌సెటిల్ వధువుకు వరుడు కావలెను (పిల్లలున్నా & ఇల్లరికం Ok) ఫోన్: 7396213324. [H-793526]

రెడ్డి/25y/5'5/M.Tech/22L P/A/6 ఎ॥ ఫార్మ్ ల్యాండ్ Own House గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను ఫోన్: 9553652167. [H-793526]

క్రిస్టియన్: 2వపెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Tech/ SWE/ టీమ్‌లీడర్/75000/- pm /5'4" ఎత్తు/32 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [H-14034]

2వ పెళ్లి: 52yrs/ 60,000/- pm/ Own House/ 20 ఎ॥రాల వరి పొలాలు గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ఇల్లరికం అయినా OK Ph: 9381250286 [H-14034]

యాదవ: B.Tech/(సివిల్)/ఏకైక కుమార్తె/ C.Govt. బ్యాంక్ P.O/ కెనరాబ్యాంక్/5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14034]

రెండో పెళ్లి: 62y& 60y& 58Y& 56& 54Y& 53Y& 51y& 50y& 48y& 47y& 46y& 44y& 43y& 42y& 40y& 39y& 37y& 35y& 33y& 31y& 30y& 28y& 26y& 25y "మాసేవా" (Sinec: 1998). Ph/WA: Ph: 9291503949 [H-14034]

BC-C, 34, ఫెయిర్, డాక్టర్, MD, DM, న్యూరాలజీ, గవర్నమెంట్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు MD, DM, IAS/IRS వరుడు కావలెను. నో క్యాస్ట్. ✆ 9848 775 773. [B-1263160]

SC-మాల, హిందూ 2nd మ్యారేజ్ వయస్సు 39 H-5'3" M-Tech., ప్రైవేట్ జాబ్, జీతం : 80 వేలు, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. (హిందూ (or) క్రిస్టియన్స్ పర్వాలేదు) ✆ : 77949 11019 [R-1151815]

వేదికలు



Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

మైత్రీ మ్యారేజ్ బ్యూరో. Only for Reddys 3Cr to 300 కోట్ల Matches చూడబడును. Fast Settlement Local/ Abroad/ Business. G.S.Reddy. Ph: 8019468462, 8897213126 [H-793430]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, యాత శ్రీశైన, మా కష్టమర్లకు శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, HYD వ్యవస్థాపకులు: స్వర్గీయ ఎస్.శారదా గౌడ్, ఎస్. రాములు గౌడ్ ఫోన్ 8790690909. [H-793526]

క్రిస్టియన్ మాల మాదిగ లేట్ మ్యారేజెస్ & సెకండ్ మ్యారేజెస్ వధూవరులకై సంప్ర: Ph: 8790016395 [H-14034]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని,తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 59673, 94407 85888 (W) [B-950]

మీ వ్యాఖ్యలు బీజేపీవా? చంద్రబాబువా?

• ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై పురందేశ్వరి వ్యాఖ్యలు బీజేపీ తరపున చేసినవా? లేక చంద్రబాబు తరపున చేసినవా? ప్రజలకు చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలపై ఆమె శనివారం బహిరంగ లేఖ రాశారు. లేఖలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి. 'రాష్ట్రంలో డిస్టిలరీలు, మద్యం అమ్మకాలపై కొంత కాలంగా చేస్తున్న ఆరోపణలను బ్లాక్‌మెయిల్ రాజకీయాలుగా భావించాలి! బహుశా మీ మరిది చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో 53 రోజులు రిమాండ్‌లో ఉంచడం మీరు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నట్టుంది. బెల్టుషాపులతో గుడీ, బడీ తేడా లేకుండా అన్ని చోట్లా మద్యాన్ని ఏరులై పారించింది మీ మరిది పాలనలోనే కదా. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు దుకాణాల్లో, బెల్ట్ షాపుల్లో అమ్మిన సమయంలో.. కేవలం 7 డిస్టిలరీలు 80శాతం ఉత్పత్తి చేసిన ఆ సమయంలో మీ గొంతు ఎందుకు మూగబోయింది? ఇప్పుడు లాభాపేక్ష లేకుండా ప్రభుత్వమే మద్యం అమ్ముతూ, మద్యం దుకాణాలు, మద్యం సేల్స్ తగ్గించి, రేట్లు పెంచి, బెల్ట్ షాపుల్ని పూర్తిగా నిర్మూలించిన జగన్ ప్రభుత్వాన్ని ఎందుకు విమర్శిస్తున్నట్టు? మీ తండ్రి పెట్టిన మద్య నిషేధాన్ని ఎత్తేసిన మీ మరిదికి మద్దతిచ్చి.. మీ తండ్రిని వెన్నుపోటు పొడిచిన మీరు.. ఇప్పటికీ చంద్రబాబు మద్యం విధానమే బాగుందని చెపుతున్నారంటే.. ఇంతకంటే రాజకీయ పతనం ఉంటుందా?' అని లేఖలో పేర్కొన్నారు.

‘అమెరికా’ ఏం చదువుతోంది?

విద్యార్థుల ఆసక్తిపై నేషనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ స్టాటిస్టిక్స్ అధ్యయనం



- అగ్రదేశంలో కంప్యూటర్ సైన్స్‌కే విశేష ఆదరణ
- ఈ ఒక్క రంగంలోనే దశాబ్దకాలంలో 144 శాతం పెరిగిన గ్రాడ్యుయేట్లు
- వన్నె తగ్గని బిజినెస్ మేనేజ్‌మెంట్
- ఏటా దాదాపు 4 లక్షల మంది 'బిజినెస్' గ్రాడ్యుయేట్లు తయారీ
- లిబరల్ ఆర్ట్స్‌లో తగ్గుతున్న చేరికలు.. సామాజికశాస్త్రాలదీ అదేతీరు
- ఆకర్షణీయ ఉపాధి, ఉద్యోగ అవకాశాలవైపే అమెరికా విద్యార్థుల మొగ్గు

(ఎం.విశ్వనాథరెడ్డి, సాక్షి ప్రతినిధి)

అమెరికాలో విద్యనభ్యసించడం వివిధ దేశాలకు చెందిన ఎన్నో లక్షల మంది విద్యార్థుల స్వప్నం. ఎన్నో కష్టాలు పడి, వివిధ పరీక్షలు రాసి అమెరికాకు పరుగులు తీస్తుంటారు. అక్కడే గ్రాడ్యుయేషన్లు, పోస్ట్‌గ్రాడ్యుయేషన్లు చేసి.. ఉద్యోగాలు కూడా సంపాదించి స్థిరపడిపోతుంటారు. కానీ అసలు అమెరికా విద్యార్థులు ఏం చేస్తున్నారు? ఏఏ కోర్సులు ఎక్కువగా చదువుతున్నారు? ఏఏ రంగాలపై ఆసక్తి చూపిస్తున్నారు? అనే ప్రశ్నలు మనలో తలెత్తుతుంటాయి. ఈ అంశాలపై అమెరికాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ స్టాటిస్టిక్స్ (ఎన్‌సీఈఎస్) అధ్యయనం చేసి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పలు ముఖ్యమైన కోర్సులపై అధ్యయనం చేసింది. 2010–11 విద్యా సంవత్సరంలో వివిధ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల సంఖ్యతో.. సరిగ్గా దశాబ్దం తర్వాత అంటే 2020–21లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల సంఖ్యతో పోల్చి గణాంకాలు రూపొందించింది.

కంప్యూటర్ సైన్స్‌కే పట్టం

అమెరికాలో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుకే విద్యార్థుల నుంచి విశేష ఆదరణ దక్కింది. దశాబ్దకాలం తర్వాత కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లు 144 శాతం పెరిగారు. 2010–11లో 43,066 మంది కంప్యూటర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా, 2020–21లో ఈ రంగం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల సంఖ్య 1,04,874కు పెరిగింది. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందుబాటులో ఉండటం, భవిష్యత్‌ను శాసించే శక్తి ఉందని యువత భావించడం వల్లే దీనిపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

వైద్య రంగంలోనూ భారీ వృద్ధి: వైద్య, ఆరోగ్య రంగంలోని విస్తృత అవకాశాలు కూడా అమెరికా విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. 2010–11తో పోల్చితే.. 2020–21 విద్యా సంవత్సరంలో 87 శాతం వృద్ధితో 2.6 లక్షల మంది విద్యార్థులు ఈ రంగంలో పట్టాలు అందుకున్నారు. అమెరికాలోని మొత్తం గ్రాడ్యుయేట్లలో వైద్య, ఆరోగ్య రంగంలో పట్టభద్రులైన విద్యార్థుల సంఖ్య దాదాపు 13 శాతం. అలాగే బయోమెడికల్ సైన్స్‌లోనూ 46 శాతం వృద్ధి నమోదైంది. కోవిడ్ సంక్షోభం తర్వాత ఈ విభాగంలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

వన్నె తగ్గని ఇంజనీరింగ్ కోర్సులు

కంప్యూటర్ సైన్స్‌ను మినహాయించి మిగతా బ్రాంచ్‌లను ఇంజనీరింగ్ కింద పరిగణించారు. దశాబ్దకాలంలో 65 శాతం వృద్ధితో 1.26 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు 2020–21లో కాలేజీల నుంచి పట్టాలతో బయటకు వచ్చారు. ఏటా లక్ష డాలర్లకు తగ్గని వేతనాలు, ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ ఉండదనే భరోసా.. ఈ రంగం వైపు విద్యార్థులు ఆకర్షితులవ్వడానికి కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా మారుతున్న వారిలో ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారి శాతమే ఎక్కువ.

దాదాపు 4 లక్షల మంది..

అమెరికాలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు ఆదరణ ఏటా పెరుగుతూనే ఉంది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తున్న వారిలో అత్యధికులు ఈ రంగం వారే. 2020–21లో దాదాపు 4 లక్షల మంది ఈ విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

పడిపోతున్న ‘ఆర్ట్స్’

అమెరికాలో పలు ఆర్ట్స్ గ్రూప్‌లకు ఆదరణ తగ్గుతోంది. సామాజిక శాస్త్రాలు, భాషలు, చరిత్ర లాంటి 17 సబ్జెక్టుల్లో గత దశాబ్దకాలంలో విద్యార్థుల చేరికలు తగ్గినట్లు తేలింది. ఇంగ్లిష్, చరిత్ర తదితర సబ్జెక్టుల్లో దశాబ్దకాలంలో 35 శాతం విద్యార్థుల సంఖ్య పడిపోయింది. పాకశాస్త్రంలో తగ్గుదల 50 శాతానికిపైగా ఉంది.

ఉపాధి అవకాశాలున్నా.. తగ్గిన చేరికలు

అమెరికాలో ఎడ్యుకేషన్ రంగంలో గ్రాడ్యుయేషన్ చేసే వారి సంఖ్య తగ్గుతోంది. టీచర్ల వేతనాలు పెద్దగా పెరగకపోవడం ఈ రంగంలోకి విద్యార్థులు రాకపోవడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. టీచర్ల కొరత ఉన్నందున ఉద్యోగవకాశాలు సులభంగా దక్కే అవకాశం ఉన్నా.. ఇతర రంగాల వైపే విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. దశాబ్దకాలంలో 16 శాతం మేర చేరికలు తగ్గాయి. అలాగే మారుతున్న ప్రపంచంలో పరిశ్రమలు స్పెషలైజేషన్‌ను కోరుకుంటుండటంతో విద్యార్థులు కూడా లిబరల్ ఆర్ట్స్‌వైపు ఆసక్తి చూపించం లేదు. దీంతో విద్యార్థుల సంఖ్య దశాబ్దకాలంలో 10 శాతం తగ్గింది. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఇంగ్లిష్‌దీ ఇదే పరిస్థితి.

సబ్జెక్టుల వారీగా గ్రాడ్యుయేట్ల పెరుగుదల, వృద్ధి

సబ్జెక్టు	2010-11లో గ్రాడ్యుయేట్లు	2020-21లో గ్రాడ్యుయేట్లు	వృద్ధి శాతం
బిజినెస్ మేనేజ్‌మెంట్	3,63,919	3,90,781	7
వైద్యం	1,43,463	2,68,018	87
బయోమెడికల్ సైన్స్	89,984	1,31,499	46
సైకాలజీ	1,00,906	1,26,944	26
ఇంజనీరింగ్	76,356	1,26,037	65
కంప్యూటర్ సైన్స్	43,066	1,04,874	144
కమ్యూనికేషన్	83,231	90,775	9
శాంతిభద్రతలు	47,600	58,009	22
ఇంటర్‌డిసిప్లినరీ స్టడీస్	42,473	54,584	29
ఫిట్‌నెస్ స్టడీస్	35,934	54,294	51
పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్	26,799	34,817	30
ఫిజికల్ సైన్స్	24,338	28,706	18
మేథమేటిక్స్	17,182	27,092	58
అగ్రికల్చర్	15,851	21,418	35
నేచురల్ రిసోర్సెస్	12,779	20,507	60
ఇంజనీరింగ్ టెక్నాలజీస్	16,187	18,562	15
ట్రాన్స్‌పోర్టేషన్	4,941	5,993	21
లీగల్	4,429	4,589	4
మిలిటరీ టెక్నాలజీస్	64	1,524	2,281
సైన్స్ టెక్నాలజీస్	367	532	45
లైబ్రరీ సైన్స్	96	119	24

సబ్జెక్టుల వారీగా గ్రాడ్యుయేట్ల తగ్గుదల

సబ్జెక్ట్/రంగం	2010-11లో గ్రాడ్యుయేట్లు	2020-21 గ్రాడ్యుయేట్లు	తగ్గుదల శాతం
సామాజిక శాస్త్రాలు	1,42,161	1,37,908	3
విజువల్, ఫెర్ఫార్మింగ్ ఆర్ట్	93,939	90,022	4
ఎడ్యుకేషన్	1,04,008	89,398	16
లిబరల్ ఆర్ట్స్	46,717	41,909	11
ఇంగ్లిష్	52,754	35,762	47
చరిత్ర	35,008	22,919	53
హ్యూమన్ సైన్సెస్	22,438	22,319	0.5
ఫారిన్ లాంగ్వేజెస్	21,705	15,518	40
ఫిలాసఫీ, రిలీజియస్ స్టడీస్	12,830	11,988	7
ఆర్కిటెక్చర్	9,831	9,296	6
కల్చరల్ అండ్ జెండర్ స్టడీస్	8,955	7,374	21
థియాలజీ	9,073	6,737	35
కమ్యూనికేషన్ టెక్	4,858	4,557	6
కలినరీ సర్వీసెస్	1,214	594	104
కన్‌స్ట్రక్షన్ ట్రేడ్స్	328	221	48
మెకానిక్ అండ్ రిపేర్	226	221	2
ప్రెసిషన్ ప్రొడక్షన్	43	28	53



పట్టణాలకు పచ్చదనం అందాలు..

- ఎకో టూరిజం ప్రాజెక్టు కింద త్వరలో 100 నగర వనాలు ఏర్పాటు
- ఇప్పటికే 11 చోట్ల సిద్ధం, డిసెంబర్ నాటికి మరో 30 రెడీ
- మార్చికల్లా మిగిలిన వాటిని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఆహ్లాదం, వినోదం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నగర వనాలు త్వరలో మరో 100 అందుబాటులోకి రానున్నాయి. భూమి లభ్యతను బట్టి ప్రతి జిల్లాలో కనీసం 2 నుంచి 4 నగర వనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతిని ఆస్వాదించేందుకు, ప్రకృతి ఒడిలో సేద తీరేందుకు ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపుతుండటంతో వీటి ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజల అభిరుచులకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో నగర వనాలను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మంగళగిరి, పేరేచర్ల, దివాన్‌చెరువు (రాజమహేంద్రవరం),కడప, అనంతపురం, నెల్లూరు, తిరుపతిలో ఒక్కోటి చొప్పున, కర్నూలు, చిత్తూరులో 2 చొప్పున నగర వనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మరో 30కి పైగా నగర వనాలను డిసెంబర్‌లోపు, మిగిలిన వాటిని మార్చి నెలాఖరులోపు సిద్ధం చేయడానికి అటవీ శాఖ ప్రయత్నాలు చేస్తోంది.

ప్రతి జిల్లాలో 2, 3 ఏర్పాటుకు సన్నాహాలు

కొన్ని పట్టణాల్లో భూమి దొరక్కపోవడంతో నగర వనాల ప్రణాళిక ఆలస్యమైంది. భూమి అందుబాటులో ఉన్న చోట 2, 3 నగర వనాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. చిత్తూరు వద్ద అటవీ ప్రాంతం ఎక్కువ ఉండటంతో అక్కడ 2 నగర వనాలను తీర్చిదిద్దారు. అనంతపురం టౌన్ దగ్గర్లో ఎక్కడా అటవీ భూమి లేదు. దీంతో అక్కడ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో భూమి కోసం సంప్రదింపులు జరుపుతున్నారు. అలాంటి చోట్ల కొద్దిగా ఆలస్యమైనా మిగిలిన ప్రాంతాల్లో త్వరితగతిన నగర వనాలు సిద్ధమవుతున్నాయి. కొన్నిచోట్ల భూమి లేకపోయినప్పుడు అక్కడ అందుబాటులో ఉండే పెద్ద సంస్థలు, పెద్ద కాలేజీలు, క్యాంపస్‌లలో ఎక్కువ భూమి ఉంటే అలాంటిచోట్ల నగర వనాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పాటు కార్పొరేషన్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఆయా ప్రాంతాల్లోని కార్పొరేట్ సంస్థలు, కంపెనీలను సంప్రదిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఆయా ప్రాంతాల ప్రజలను వీటి ఏర్పాటులో భాగస్వాముల్ని చేస్తున్నారు. వాకర్స్ క్లబ్‌లు, స్థానిక ప్రముఖులను కూడా కలిసి వీటి గురించి వివరించి నిధులు సమకూర్చి, వారి ద్వారానే వాటిని నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు.

ఎకో టూరిజం నిబంధనలకు అనుగుణంగా..

పచ్చదనంతో కూడిన స్వచ్ఛమైన పరిసరాలు నగర వనాల్లో ఉండేలా చూస్తున్నారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు అక్కడకు వచ్చి ఆహ్లాదంగా గడిపేందుకు నగర వనాలను తీర్చిదిద్దుతున్నారు. పిల్లలు ఆడుకునేందుకు పలు రకాల క్రీడా సౌకర్యాలు, వాకింగ్ ట్రాక్, యోగా, వెల్‌నెస్ సెంటర్, అరుదైన చెట్ల పెంపకం వంటివన్నీ అక్కడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ ఎకో టూరిజం నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ప్రకృతి అందాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లనక్కర్లేదు

ప్రకృతి అందాలను వీక్షించేందుకు ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళుతున్నారు. వారి నివాసాలకు సమీపంలోనే ప్రకృతి సహజసిద్ధ ప్రాంతాలున్నాయి. వాటిని నగర వనాలుగా తీర్చిదిద్దుతున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో 30 నగర వనాలున్నాయి. మరో 100 వనాలను ఏర్పాటు చేస్తున్నాం.

– ఎన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర అటవీ దళాల అధిపతి, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్

సాక్షి ప్రకాశం

ఆదివారం । 12 । నవంబర్ । 2023



కార్తీక మాసానికి ముస్తాబైన శివాలయాలు

కార్తీక మాసానికి జిల్లాలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు.

- 4లో..



విలక్షణ తారకు నివాళి

విలక్షణ నటుడు చంద్రమోహన్ ఆకస్మిక మరణం ఆయన అభిమానులను విషాదంలో ముంచింది. జిల్లాతో ఆయనకు ఎనలేని అనుబంధం ఉంది.

- 3లో..

గరిష్ఠం/కనిష్ఠం
32.1/22.5

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వాతావరణంలో తేమ శాతం అధికం.

న్యూస్‌రీల్

స్పందన తాత్కాలిక రద్దు

ఒంగోలు టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎస్పీ మలికా గర్గ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీ సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆరోజు నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు వివరించారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



చెక్కు అందిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి శనివారం పట్టణంలోని తన నివాసంలో రాయవరం గ్రామానికి చెందిన కంది రమణమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉర్దూ టీచర్లుగా కంభం ఉపాధ్యాయినులు



డిప్యూటీ సీఎం అంజాద్ బాష చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సాహెరా బేగం

కంభం: మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనారిటీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే ను శనివారం విజయవాడలో సీఎం ముఖ్య అతిథిగా హాజరై నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉర్దూ ఉపాధ్యాయులు, ఉర్దూ మీడియం విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా కంభం పట్టణంలోని నాయక్‌వీధి ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం సాహెరా బేగంను, ఎల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సయ్యద్ సుల్తానాను ఏపీ స్టేట్ అకాడమీ 2023 సంవత్సరానికి ఉత్తమ ఉర్దూ టీచర్లుగా ఎంపిక చేసి సత్కరించారు.



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయిని సయ్యద్ సుల్తానా



ఒంగోలులో దీపావళి సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు

● వెలుగు రేఖలు

ఆకాశాన వెలుగుల ఆరావళి

దివ్వెల వెలుగులు వరుసగా వెలగగా..
చిరుదివ్వెలతో చిరునవ్వులు జతకట్టగా
చీకటి రాత్రులను చీల్చి కాంతులు విరజిమ్మే దీపావళి
చెడుపై విజయానికి సంకేతం మతాబుల సవ్వడి
భూచక్రాల విన్యాసం చిన్నారులకు సంబరం
వెన్నముద్దలవి అందమైన వయ్యారం
బాంబుల మోత యువత కేక
రాకెట్లు, థౌసెండ్‌వాలాతో చెలరేగుతారిక..
నరకాసుర వధ లోకానికి వేడుక!!!

– సాక్షి, ఒంగోలు

పశుబీమా..రైతుకు భరోసా

జిల్లాలో వ్యవసాయం తరువాత పశుపోషణపైనే ఎక్కువగా ఆధారపడతారు. జీవాలతో జీవనోపాధి పొందుతున్న పశుపోషకులు.. ప్రమాదవశాత్తుగానో.. వైపరీత్యాల వల్లో ఆ జీవాలను కోల్పోతే తీవ్రంగా నష్టపోయేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పశు బీమాను సులభతరం చేసి అర్హులైన వారికి సత్వరమే పరిహారం అందిస్తూ వారిని ఆదుకుంటోంది. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పిస్తూ పశుపోషకులకు అండగా నిలుస్తోంది.



విఠలాపురంలో పశుపోషకులకు సూచనలు ఇస్తున్న వైద్యాధికారి ప్రతాప్ రెడ్డి

- బీమాతో పశుపోషకులకు అండగా..
- జిల్లాలో మొత్తం పశుసంపద 35,46,289
- బీమాలో నమోదైన పశుపోషకులు 18,408 మంది
- 121 మంది పశుపోషకులకు రూ.14,46,000 బీమా పరిహారం అందజేత



షెడ్‌లో ఉన్న పశువులు

ఒంగోలు సెంట్రల్: వైపరీత్యాలు, ప్రమాదాల్లో మేలు జాతి జీవాలు మృత్యువాత పడుతున్నాయి.దీంతో వీటినే నమ్ముకున్న పశుపోషకులు జీవనోపాధిని కోల్పోతున్నారు.వీరిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పశు బీమా పథకాన్ని ప్రారంభించింది. కష్టాల్లో ఉన్న పశుపోషకులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. గత తెలుగు దేశం పాలకులు పశుపోషకులను పట్టించుకున్న దాఖల్లాల్లేవు. దీంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు.వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా 2022–23వ సంవత్సరం నుంచి దారిద్ర్య రేఖను దిగువన ఉన్న వారితో పాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన పశుపోషకులకు తమ జీవాలకు మూడేళ్ల కాల పరిమితికి నిర్దేశించిన ప్రీమియం మొత్తంలో 80 శాతం ప్రభుత్వం రాయితీగా భరిస్తోంది. లబ్ధిదారులు తమ వాటాగా కేవలం 20 శాతం చెల్లిస్తే సరిపోతుంది. ఏటా రెన్యువల్ చేసుకునే ఇబ్బంది లేకుండా మూడేళ్లకు ఒకసారి ప్రీమియం చెల్లించేలా పథకాన్ని రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మూడేళ్లకు సాధారణ ప్రీమియం 11 శాతం నిర్ధారించగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 6.40 శాతానికే అందిస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలోను ఇంత తక్కువ ప్రీమియం లేదు. పాడి రైతులు కావాలనుకుంటే తమ పశువులకు రూ.30 వేల నుంచి రూ.1.20 లక్షల వరకు బీమా చేయించుకోవచ్చు. ప్రభుత్వ రాయితీ మాత్రం రూ.30 వేల వరకు మాత్రమే వర్తిస్తుంది. మిగిలిన ప్రీమియం చెల్లించుకుంటే సరిపోతుంది. ఈ పథకం కింద చనిపోయిన ప్రతి మేలు జాతి పశువుకు రూ.30 వేలు, నాటు పశువుకు రూ.15 వేలు, గొర్రెలు, మేకలు, పందులకు (ఆరు నెలలకు పైబడి) ఒక్కొక్క జీవానికి రూ.6 వేలు చొప్పున రైతుకు బీమా సొమ్ము చెల్లిస్తారు. బీమాకు సంబంధించి జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అండగా నిలుస్తున్నారు.

80 శాతం రాయితీ వర్తింపు:

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల అందరికీ 80 శాతం రాయితీ వర్తిస్తుంది. ఏపీఎల్ లబ్ధిదారులకు 50 శాతం రాయితీ ఉంది. గరిష్ఠంగా ఒక కుటుంబానికి ఐదు గేదెలు, 50 గొర్రెలు, మేకలు, పందులకు పశుబీమా చేసుకోవచ్చు. జిల్లాలో ఇప్పటి వరకు ఈ పథకంలో 18,408 మంది పశు పోషకులు నమోదు చేసుకున్నారు. వీరి కోసం ప్రభుత్వం రూ.1,06,05,385 ప్రీమియం రూపంలో చెల్లించింది. వైపరీత్యాలు, ప్రమాదాల్లో పశువులు కోల్పోయిన 121 మంది పశుపోషకులకు రూ.14,46,000 బీమా పరిహారాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇంకా 113 మంది రైతులకు క్లెయిమ్స్ విచారణలో ఉన్నాయి.

జిల్లాలో పశుసంపద వివరాలు ఇలా...

తెల్ల పశువులు	56,332
నల్ల పశువులు	6,71,812
గొర్రెలు	15,67,122
మేకలు	4,17,589
కోళ్లు	8,33,434
మొత్తం	35,46,289



పెయ్యదూడలను పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బేబి రాణి

వైఎస్సార్ పశుబీమాలో నమోదైన వారి వివరాలు

రకం	బీమా నమోదు	క్లెయింల సంఖ్య	మంజూరు
గేదెలు	3,877	31	21
క్యాటిల్	755	16	9
గొర్రెల	11,710	159	76
మేకలు	2,046	27	15
పందులు	20	1	0
మొత్తం	18,408	234	121

పశు బీమాకు ఢోకా లేదు



జిల్లాలో వైఎస్సార్ పశుబీమా పథకం పశుపోషకులను ఎంతగానో ఆదుకుంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్ణీత గడువు లోగా పరిహారం ఇస్తున్నాం. ఇప్పటి వరకు 121 మంది పశుపోషకులకు 14.46 లక్షల బీమా నగదు అందించాం.

– డాక్టర్ బేబి రాణి, జిల్లా పశువైద్యాధికారి

జీవాలకు బీమాతో ధీమా



జీవాల రైతులకు బీమాతో ఎంతో ధీమాగా ఉంది. జబ్బులు చేసినా, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో జీవాలకు ఎటువంటి జబ్బులు వచ్చి మృతి చెందితే ప్రభుత్వం అందిస్తున్న బీమాతో కొంత వెసులుబాటు ఉంటుంది.

– ఎం.అంకమ్మరావు, గాడిపర్తివారిపాలెం

ఏ పాజిటివ్ రక్తం దానం చేయండి

ఒంగోలు టౌన్: జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ఆపద సమయంలో ఆదుకునే రెడ్‌క్రాస్‌లో ప్రస్తుతం ఏ పాజిటివ్ రక్తం నిల్వలు పూర్తిగా లేవని రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతలు స్పందించి సంతపేటలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు వద్దకు వచ్చి రక్తం దానం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 08592–236093, 98481 90827లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన ఏకేయూ వీసీ



డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ మారెడ్డి అంజిరెడ్డి

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ మారెడ్డి అంజిరెడ్డి శనివారం సందర్శించారు. కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాల వివరాలను అడిగి తెలుసుకొన్న ఆయన అధ్యాపకులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఈ నూతన డిగ్రీ విద్యా విధానాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొరుమూరి విజయబాబు, అధ్యాపకులు, నాగరాజు, అక్రమ్, శ్రీనివాసాచారి, జయసింహ, రమేష్, అతిథి అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువా, పూలమాలతో వైస్ చాన్సిలర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాలలో మౌలానా అబుల్ కలాం జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

పెద్దపులి దాడిలో పశువులు కోల్పోయిన వారికి పరిహారం

పెద్దదోర్నాల: నల్లమల అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లి పెద్దపులుల దాడుల్లో పశువులను కోల్పోయిన 10 మంది పశువుల యజమానులకు అటవీ శాఖాధికారులు శనివారం రూ.2.18 లక్షల నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వై.చర్లోపల్లి, నల్లగుంట్ల, పెద్దమంతనాల గూడేలకు చెందిన పలువురు గిరిజన పశుపోషకులకు కొర్రప్రోలు రేంజి అధికారి ప్రసన్నజ్యోతి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి అన్వర్ బాష, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తానేషా, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



పశు యజమానులకు చెక్కులు అందిస్తున్న ఫారెస్టు రేంజి అధికారి

విద్యారంగ అభివృద్ధికి అబుల్ కలాం కృషి మరువలేనిది



అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ శ్రీనివాసులు



మౌలానా ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పోలీసు అధికారులు

ఒంగోలు అర్బన్: పేదరికాన్ని అధిగమించేందుకు, సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్య ఎంతో కీలకమైందని, విద్యా రంగ అభివృద్ధికి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. అబుల్ కలాం 136వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా మైనార్టీ సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ హాజరై అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాట యోధునిగా, స్వతంత్ర్య భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం విశేష సేవలందించారని కొనియాడారు. నేడు దేశవ్యాప్తంగా జ్ఞానాన్ని పంచుతున్న జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు ఆయన దూరదృష్టి కారణమన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అబుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అబుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్‌పర్సన్ సుభాన్‌బి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్‌లు షేక్ నీలోఫర్, షేక్ మహబూబ్ బాష, రాష్ట్ర ఎస్‌సీ కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సురేష్‌ఖన్నా, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఆదాం షరీఫ్, పలువురు మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న అబుల్‌కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుటుంబం కంటే దేశానికే ప్రాధాన్యత ఇచ్చిన ఆజాద్

ఒంగోలు టౌన్: దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కుటుంబం కంటే దేశానికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు అన్నారు. ఎస్పీ మలికా గర్గ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతిని నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యనంతరం తొలి విద్యాశాఖా మంత్రిగా 11 ఏళ్లపాటు పనిచేసిన ఆజాద్ విద్యారంగం అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. బహుభాషా కోవిదుడిగా పేరొందారన్నారు. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినంగా ప్రకటించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఆజాద్‌ను స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ సీఐ ధర్మేంద్ర బాబు, ఆర్‌ఐ హరిబాబు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया — Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

అంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ తనఖాలో/ ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే", "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము దిగువ తెలిపిన మొత్తము ప్లస్ వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.29-11-2023 న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. రిజర్వుధర మరియు ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఒంగోలు మెయిన్ బ్రాంచ్-2 — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ సిహెచ్. శ్రీనివాసరావు — సంప్రదించవలసిన ఫోన్ నెం.9392395111

1) ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ హారిప్రియ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీకామేపల్లి హరిబాబు, హెచ్.నెం.10-181, హనుమాపురం గ్రామము, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523212, 2) శ్రీ రావి సురేష్, తండ్రి : తిరుపతయ్య(లేటు), హెచ్.నెం.4-265, సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, ఆంధ్రా హైస్కూల్ దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, 3) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్, హెచ్.నెం.4-265, సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, ఆంధ్రా హైస్కూల్ దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, 4) శ్రీమతి కదకుదురు వెంకటరమణమ్మ, భర్త : వెంకటసీతారామాంజనేయులు, 1-124, స్కూల్ దగ్గర, చెరుకుకొమ్ముపాలెం, ప్రకాశం జిల్లా-523272, 5) శ్రీ కామేపల్లి హరిబాబు, తండ్రి : కామేపల్లి రంగయ్య, హనుమాపురం, హెచ్. నిడమనూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523183, 6) శ్రీమతి కామేపల్లి అరుణ, భర్త : శ్రీ కామేపల్లి హరిబాబు, హనుమాపురం గ్రామము, హెచ్. నిడమనూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523183.

బకాయి మొత్తము : ది.31-07-2023 నాటికి రూ.4,56,69,349.63 పై. (అక్షరాల నాలుగు కోట్ల యాభైఆరు లక్షల అరవైతొమ్మిది వేల మూడు వందల నలభైతొమ్మిది రూపాయలు మరియు అరవైమూడు పైసలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు

అస్తి వివరములు: అస్తి నెం.1 : 1) శ్రీ రావి సురేష్, తండ్రి : తిరుపతయ్యకు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 5623/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ డివిజన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/2 నందు ఎ.1.27 సెంట్లు విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : సాలిక ఉమారావు యొక్క వ్యవసాయ భూమి; పడమర : బొద్దు వెంకటసుబ్బారావు యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : చేబ్రోలు వెంగన్న యొక్క చట్టబద్ధ వారసుల యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : కాకుమాను వెంకటేశ్వర్లు యొక్క వ్యవసాయ భూమి.

2) శ్రీ రావి సురేష్, తండ్రి : తిరుపతయ్యకు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 5624/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ డివిజన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/7 నందు ఎ.1.09 సెంట్లు మరియు సర్వే నెం.36/5 నందు ఎ.1.57 సెంట్లు, మొత్తం కలుపుకొని ఎ॥2.66 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : బీడుకు వెళ్ళు పొలిమేర డొంక; పడమర : బొద్దు వెంకటేశ్వర్లు యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : వాకా సుబ్బారెడ్డి మరియు ఇతరుల యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : చిట్టినేని లింగయ్య యొక్క వ్యవసాయ భూమి.

3) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 10924/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ డివిజన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/4 నందు ఎ.4.28 సెంట్లు మరియు సర్వే నెం.36/3 నందు ఎ.1.25 సెంట్లు, మొత్తం కలుపుకొని ఎ॥5.53 సెంట్ల విస్తీర్ణములో ఎ॥1.85 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రావి సురేష్ యొక్క వ్యవసాయ భూమి; పడమర : మొరిశెట్టి విజయ మరియు గౌతమి యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : చేబ్రోలు వీరయ్య మరియు ఇతరుల యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : కాకుమాని కృష్ణవేణి యొక్క వ్యవసాయ భూమి.

4) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 10922/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.34/9 నందు ఎ.1.32 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : అమ్మకముదారుడు రాకపోకలకు(డొంక) వదిలిన సొంత భూమి; పడమర : బొద్దు వెంకటసుబ్బారావు యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి; దక్షిణం : అన్నె అంజనేయులు యొక్క వ్యవసాయ భూమి.

5) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 10923/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.35/6 నందు ఎ.2.34 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : అమ్మకముదారుడు రాకపోకలకు(డొంక) వదిలిన సొంత భూమి; పడమర : రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి; ఉత్తరం : చిట్టినేని లింగయ్య యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి నుండి కొంత విస్తీర్ణము మరియు ఇతరుల భూమి కొంత విస్తీర్ణము.

6) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 1635/2016 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/6 నందు ఎ.0.76 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రావి అనిత రాకపోకలకు వదిలిన దారి; పడమర : చిట్టినేని యల్లమందరావు మరియు అతని చట్టబద్ధవారసులు రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి; ఉత్తరం : రావి అనిత యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : రావి అనిత యొక్క వ్యవసాయ భూమి.

7) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 10921/2014 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.35/5 నందు మొత్తం ఎ.2.14 సెంట్ల విస్తీర్ణములో ఎ.1.13 సెంట్ల విస్తీర్ణము గల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి; పడమర : మలిశెట్టి శ్రీనివాస అయ్యప్ప యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : మిద్దె లింగయ్య యొక్క వ్యవసాయ భూమి కొంత విస్తీర్ణము మరియు కాలువ కొంత విస్తీర్ణము; దక్షిణం : జాజుల అయ్యన్న యొక్క వ్యవసాయ భూమి.

8) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 1634/2016 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/6 నందు మొత్తం ఎ.0.98 సెంట్ల విస్తీర్ణములో ఎ.0.22 సెంట్ల విస్తీర్ణము మరియు సర్వే నెం.36/7 నందు ఎ.0.54 సెంట్ల విస్తీర్ణము, మొత్తం ఎ.0.76 సెంట్ల విస్తీర్ణము గల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : చిట్టినేని కృష్ణారావు మరియు అతని చట్టబద్ధవారసులు రావి అనితకు అమ్మిన వ్యవసాయ భూమి; పడమర : పెండ్యాల రత్తయ్య మరియు ఇతరుల యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : రావి అనిత యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : రావి అనిత యొక్క వ్యవసాయ భూమి.

9) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 3507/2015 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/1 నందు ఎ.3.72 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రావి సురేష్ రాకపోకలకు వదిలిన దారి; పడమర : మొరిశెట్టి గౌతమి యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : పొలిమేర డొంక; దక్షిణం : రావి సురేష్ యొక్క వ్యవసాయ భూమి.

10) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్ కు చెందిన రెసిడెన్షియల్ ఖాళీభూమి (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 5401/2015 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామపంచాయతీ ఏరియా, వల్లూరు గ్రామ సర్వే నెం.36/3 మరియు సర్వే నెం.36/4 కలుపుకొని ఒకటిగా ఉన్న ఎ.1.81 సెంట్ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : నగేష్ @ శివకు చెందిన వ్యవసాయ భూమి; పడమర : వాకా వెంకట సుబ్బారెడ్డి మరియు ఇతరుల యొక్క వ్యవసాయ భూమి; ఉత్తరం : రావి అనిత యొక్క వ్యవసాయ భూమి; దక్షిణం : ఇంకొల్లు చెంచిరెడ్డి యొక్క వ్యవసాయ భూమి.

రిజర్వు ధర : రూ.1,94,27,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.19,42,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,95,000/-

అస్తి నెం.2 : శ్రీమతి కదకుదురు వెంకట రమణమ్మ, భర్త : వెంకట సీతారామాంజనేయులు కు చెందిన రెసిడెన్షియల్ రూరల్ భూమి మరియు ఆర్‌సిసి మూడు అంతస్థుల బిల్డింగ్ (అస్తి యొక్క యజమాని) (ఒంగోలు యస్ఆర్ఒ. లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 9565/2012 ప్రకారం) ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ డివిజన్, ఒంగోలు మండలం, చెరుకుకొమ్ముపాలెం గ్రామపంచాయతీ ఏరియా, చెరుకుకొమ్ముపాలెం గ్రామము, పట్టా నెం.173, సర్వే నెం.132/1 నందు మొత్తం ఎ॥3.64 సెంట్ల విస్తీర్ణములో ఎ.0.37½ సెంట్ల విస్తీర్ణములో తూర్పు : 70 లింకులు, దక్షిణం : 86 లింకులు, పడమర : 70 లింకులు, ఉత్తరం : 86 లింకులు అనగా మొత్తం 6020 చ॥లింకుల విస్తీర్ణములో 3010 చ॥లింకులు లేదా145.6/9 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో దక్షిణం వైపునగల 467 చ॥అ॥ల విస్తీర్ణములోని నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 342 చ॥అ॥ల విస్తీర్ణములోని ఫస్ట్ ఫ్లోరు గల ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్‌కు చెందిన అసెస్‌మెంట్ నెం.138 మరియు యస్‌సి నెం.477, 766 గల రెసిడెన్షియల్ ఇల్లు అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో ఉన్న 20 లింకులు వెడల్పుగల నడకమార్గం రోడ్డుకు ఉత్తరం వైపున కదకుదురు అంజనేయులు స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : కొల్లిబోయిన తిరుపతిరావు మరియు ప్రభాకరరావు యొక్క ఆర్‌సిసి ఇల్లు; పడమర : భీమనాథం సర్పారెడ్డి యొక్క ఇల్లు; ఉత్తరం : కదకుదురు అంజనేయులు యొక్క స్థలము; దక్షిణం : పెళ్ళూరు రంగనాయకులు యొక్క ఇల్లు.

రిజర్వు ధర : రూ.24,91,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.2,49,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

2) ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ అమృత ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : రావి సురేష్, హెచ్.నెం.4-265, సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, 2) శ్రీ రావి సురేష్, తండ్రి : తిరుపతయ్య(లేటు), హెచ్.నెం.4-265, సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, ఆంధ్రా హైస్కూల్ దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, 3) శ్రీమతి రావి అనిత, భర్త : రావి సురేష్, హెచ్.నెం.4-265, సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, ఆంధ్రా హైస్కూల్ దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, 4) శ్రీ కామేపల్లి హరిబాబు, తండ్రి : కామేపల్లి రంగయ్య, హనుమాపురం, హెచ్. నిడమనూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523183.

బకాయి మొత్తము : ది.31-07-2023 నాటికి రూ.4,54,15,601.41 పై. (అక్షరాల నాలుగు కోట్ల యాభైనాలుగు లక్షల పదిహేను వేల ఆరు వందల ఒక్క రూపాయలు మరియు నలభైఒక్క పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

